ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 26
సంచిక : 138
పేజీలు : 3

ఆదివారం, ఫిబ్రవరి 08, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఏసీబీ కి చిక్కిన ఎఫ్‌డిసి డివిజనల్ మేనేజర్



**టీ మీడియా, ఫిబ్రవరి7, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఫారెస్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి ని ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ టీమ్ విశాఖపట్నం లో అదుపులోకి తీసుకున్నారు. రూ 28 లక్షలు డిమాండ్ చేసి, రెంజర్ రాజేందర్, మధ్యవర్తి గోపాలకృష్ణ ద్వారా 3.50లక్షలు తీసుకుంటున్న సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయిగూడెంలో ఏసీబీ జనవరి 3 న పట్టుకున్నారు. టన్నుకు రూ 90 చొప్పున మొత్తం రూ 28 లక్షలు డిమాండ్ చేశారు. . రెంజర్ ను ఏసీబీ హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుండి డివిజనల్ అధికారిణి శ్రావణి పరారిలో ఉన్నారు. ఏసీబీ ఆమే పై నిఘా పెట్టి విశాఖపట్నం లో ఉన్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమే ముందస్తు బెయిల్ కు కూడా పెద్ద ఎత్తున ప్రయత్నించారు. శ్రావణి ని శనివారం రోజున ఏసీబీ కోర్ట్ ముందు ప్రవేశపెట్టనున్నారు. ఈ కేసు రాష్ట్ర స్థాయిలో

మిగతా 3లో



## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా ,ఫిబ్రవరి 7, భూర్గంపాడు :** బూర్గంపాడు మండలం లోని పోలీస్ స్టేషన్ లో టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. శనివారం రోజున సబ్ ఇన్స్పెక్టర్ మేడ ప్రసాద్ టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ లో భాగంగా ఆయన మాట్లాడుతూ టీ మీడియా లో వస్తున్న వార్తలను అభినందించారు. మీడియా అంటేనే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుంది అని, టీ మీడియా పత్రికలో ప్రచురితమయ్యే ప్రతి వార్తా కథనం ప్రజల సమస్యలను కనుల ముందు జరిగినట్టు చూపిస్తుందని, నిజానిజాలను వెలికి తీసి సమాజానికి చేరవేయడంలో టీ మీడియా పత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజలు టీ మీడియా పత్రికను విశ్వసనీయ పత్రికగా ఆదరిస్తున్నారని, ఈ క్యాలెండర్ ఆవిష్కరణ లో పాల్గొనటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో టీ మీడియా మండల రిపోర్టర్ ముత్తవరపు రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, మీడియా మిత్రులు ఎడారి రమేష్, బిత్రా సాయిబాబా, శనగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూజారులకు మూడో వంతు



### -13 వారసత్వ కుటుంబాలకు పంపకం

**టీ మీడియా, ఫిబ్రవరి 7 ,ములుగు :** తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క--సారక్క జాతర ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రధాన పూజారుల చేతులమీదుగా నిర్వహిస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాట్లు చేసినా, జాతర నిర్వహణ మొత్తం ఆదివాసీ సంప్రదాయం ప్రకారమే సాగుతుంది. వేములవాడ, యాదాద్రి వంటి ఆలయాల్లా కాకుండా, ఇక్కడి పూజారులు ప్రభుత్వ ఉద్యోగులు కాదు. అయినప్పటికీ మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు సైతం పూజారుల కమిటీ సూచనల ప్రకారమే వ్యవహరిస్తారు.అందుకే జాతరలో హుండీ ద్వారా సమకూరిన ఆదాయంలో పూజారులకు మూడో వంతు(33.33 శాతం) ఇవ్వడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి నిర్వహించే ఈ జాతరకు భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. 2022లో కోటి మంది, 2024లో కోటిన్నర మంది, ఈసారి దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. హుండీ ఆదాయంలో వాటానే కాకుండా జాతర సందర్భంగా మంచినీటి దుకాణాలు, వైన్‌షాపులు, ఇతర టెండర్లలో స్థానిక పూజారులు సూచించిన వారికే ప్రాధాన్యం ఇస్తుంటారు.ఈసారి రూ.4.20 కోట్లు..సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మేడారం హుండీ కానుకల్లో 33.33 శాతం వాటా ప్రధాన పూజారుల కుటుంబాలకు అందజేస్తోంది. ప్రస్తుతం 13 వారసత్వ పూజారి కుటుంబాలు ఈ మొత్తాన్ని అందుకుంటాయి. 2020, 2022 జాతరల్లో హుండీల ద్వారా సుమారు రూ.12 కోట్లు, 2024లో రూ.13.25 కోట్ల ఆదాయం వచ్చింది. ఈసారి హుండీల ఆదాయం రూ.14 కోట్లు దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలా జరిగితే అందులో 33.33 శాతం మేరకు సుమారు రూ.4 కోట్ల 20 లక్షలు పూజారుల కుటుంబాలకు దక్కనున్నాయి.ఈ మొత్తాన్ని సమ్మక్క, సారక్క, పడిగిద్దరాజు, గోవిందరాజుల పూజారులు సంప్రదాయాల ప్రకారం పంచుకుంటారు. హుండీ ఆదాయంతో పాటు భక్తులు సమర్పించే బంగారం(బెల్లం)ను కూడా పూజారుల కుటుంబాలకే అప్పగిస్తారు. జాతరలో సమకూరే బెల్లాన్ని ట్రాక్టర్ల ద్వారాతరలించి నిల్వ చేసి జాతర ముగిశాక పూజారుల కుటుంబాలకు వారి వాటాల ప్రకారం పంచుతారు.వారసులు పెరగడంతో తగ్గుతున్న వాటా..హుండీ ఆదాయంలో పూజారులకు కేటాయించిన ఆదాయంలో నుంచి 15 శాతం ఆలయాల అభివృద్ధి, దూపదీపాల కోసం రిజర్వ్ ఫండ్‌గా కేటాయిస్తారు. మిగిలిన 85 శాతాన్ని 13 ప్రధాన పూజారుల కుటుంబాలకు పంచుతారు. దీంతో ఒక్కో ప్రధాన పూజారికి సగటున రూ.26 లక్షల వరకు వస్తుంది. కొన్ని కుటుంబాల్లో వారసుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఒక్కొక్కరికి రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు మాత్రమే వాటా అందుతోంది.రెండో రోజు ఆదాయం రూ.3.54 కోట్లుమేడారం జాతర సందర్భంగా భక్తులు హుండీల్లో వేసిన కానుకలను అధికారులు హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో పోలీసు నిఘా, సీసీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కిస్తున్నారు. రెండో రోజైన శుక్రవారం 160 హుండీలను తెరవగా రూ.3 కోట్ల 54 లక్షల 25 వేల 200 ఆదాయం లభించింది. మొదటి రోజైన గురువారం 125 హుండీల లెక్కింపులో రూ.2 కోట్ల 49 లక్షల 65 వేలు వచ్చాయి.ఇప్పటివరకు రెండు రోజుల్లో మొత్తం 285 హుండీలను తెరవగా.. రూ.6 కోట్ల 4 లక్షల 53 వేల 636 ఆదాయం సమకూరింది. గత జాతరతో పోలిస్తే ఈసారి 288 హుండీలు అదనంగా ఏర్పాటు చేయడంతో గద్దెల వద్ద మొత్తం 828 హుండీలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# సైబర్ మోసాల గుట్టు రట్టు

### నకిలీ ట్రేడింగ్ యాప్‌లతో కోట్లు వసూళ్లు


### దుబాయ్ కేంద్రంగా అంతర్జాతీయ ముఠా

**టీ మీడియా, ఫిబ్రవరి 7 ,ఖమ్మం బ్యూరో :** ఫారెక్స్ ట్రేడింగ్, ఆన్‌లైన్ పెట్టుబడి యాప్‌ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న అంతర్జాతీయ స్థాయి సైబర్ ముఠాను ఖమ్మం పోలీసులు పట్టుకున్నారు. నకిలీ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు వసూలు చేసిన ఈ నెట్‌వర్క్‌ను ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఛేదించాయి. ప్రధాన ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసి, భారీగా అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. "బాట్ బ్రో", "వైఎఫ్‌ఎక్స్", "మినీ క్రిప్టో", "బిట్ నోవా", "క్యూఎఫ్‌ఎక్స్" వంటి పేర్లతో రూపొందించిన యాప్‌ల ద్వారా ఈ ముఠా ప్రజలను ఆకర్షించింది. నెలకు 9 నుంచి 10 శాతం లాభాలు వస్తాయని నమ్మబలికి పెట్టుబడులు సేకరించారు. వాస్తవానికి ఇవన్నీ ప్రభుత్వ అనుమతి లేని నకిలీ ఎమ్‌ఎల్‌ఎం స్కీమ్‌లని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖమ్మం కేంద్రంగా పనిచేస్తున్న ఐదుగురు ప్రధాన ఏజెంట్లను పోలీసులు అరెస్ట్ చేశారు. భుక్య శ్రీధర్ నాయక్ (28) -- ఖానాపురం, ఖమ్మం, తేజావత్ ఉపేందర్ (37) -- కైకండిరగూడెం, నీలకంతం సిద్ధు (32), వంకుడ్యత్ సురేష్ (29) -- కారేపల్లి మండలం, మరికొందరు మధ్యవర్తులపై చీటింగ్, ఐటీ యాక్ట్--2008 నిబంధనల కింద కేసులు నమోదు చేశారు.

**దుబాయ్ నుంచే కుట్ర**



ఈ మోసాలకు ప్రధాన సూత్రధారి దుబాయ్ కేంద్రంగా ఉన్న లవిష్ చౌదరి అలియాస్ నవాబ్ అలీ అని పోలీసులు గుర్తించారు. ఇతడితో పాటు ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన గజేంద్ర సింగ్, దీపక్ యాదవ్, ప్రిన్స్ గుప్తా, ప్రమోద్ మౌర్య, వికాస్ మౌర్య తదితరులు కీలకంగా వ్యవహరించినట్లు వెల్లడైంది.అరెస్టయిన ఐదుగురు ఏజెంట్లు ఇప్పటివరకు రూ.2,73,43,440 అక్రమంగా సంపాదించినట్లు విచారణలో తేలింది. ఈ డబ్బుతో వారు కుటుంబ సభ్యుల పేర్లపై స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆస్తుల అటాచ్‌మెంట్ ప్రక్రియ ప్రారంభమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ నెట్‌వర్క్‌లో ఇంకా పలువురు స్థానిక ఏజెంట్లు ఉన్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. విదేశాల్లో ఉన్న ప్రధాన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. బాధితుల వివరాలు సేకరించి మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



## ఏదులాపురంలో 'ప్రసాద్ రెడ్డి' ప్రచారం

### -వార్డుల్లో సుడిగాలి పర్యటన.. జనంతో మమేకం

**టీ మీడియా, ఫిబ్రవరి 7 ,ఖమ్మం రూరల్:**మున్సిపల్ పోరులో కాంగ్రెస్ స్పీడ్ పెంచింది. శనివారం ఏదులాపురం పట్టణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ నేత పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటనతో ఎన్నికల వాతావరణం ఫుల్ హీటెక్కింది. వార్డు వార్డుకూ తిరుగుతూ ఆయన చేసిన ప్రచారం పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది.

**జనం మధ్యలోకి.. సమస్యల దగ్గరకు.**

ఉదయం శాబాదు నగర్ (28వ వార్డు), లిప్రసీ కాలనీ (30వ వార్డు) లలో ప్రసాద్ రెడ్డి పర్యటించారు. ప్రజలతో నేరుగా ముచ్చటించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**ర్యాలీతో దద్దరిల్లిన వీధులు**

సాయంత్రం నాయుడుపేట (3వ వార్డు) నుంచి లక్ష్మి బృందావనం కాలనీ వరకు ర్యాలీ సాగింది. ఆదిత్య నగర్, కార్తికేయ టౌన్‌షిప్ మీదుగా సాగిన ఈ ర్యాలీకి జనం వెల్లువలా తరలివచ్చారు. దారిపొడవునా మహిళలు హారతులతో ప్రసాద్ రెడ్డికి వెల్కమ్ చెప్పారు. కాంగ్రెస్ నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. ఏదులాపురం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చే బాధ్యత తనదని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి పోటీలకు గాంధీపురం గురుకుల విద్యార్థులు

**టీ మీడియా, ఫిబ్రవరి07,సింగరేణి(కారేపల్లి) :** సీఎం కప్ 2026 జిల్లా స్థాయి క్రీడా పోటీలకు గాంధీపురం గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ తెలిపారు. గురువారం వైరా నియోజకవర్గస్థాయి పోటీలలో గెలిచి జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఖో ఖో విభాగంలో ఐదుగురు విద్యార్థులు డి.గోపీచంద్, పి.ప్రమోద్, పి.సంతోష్,ఎం సృజన, టి.గౌతమ్ అర్హత సాధించగా, అథ్లెటిక్ విభాగంలో పి సంతోష్ ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారి గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు పీడీ రామమ్మ, పిఈటి బి.మోతీలాల్ లను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఐసీడీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**టీ మీడియా,జనవరి07,సింగరేణి(కారేపల్లి):**ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో శిశువులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అందజేస్తున్న సేవలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీమలపాడు సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ మోకాళ్ళ రమణ కోరారు. రేలకాయల పల్లి, గేటు రేలకాయలపల్లి గ్రామ పంచాయతీలలో గల అంగన్వాడి కేంద్రాలలో శనివారం పోషకాహార దినోత్సవంలో భాగంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లులు,0-5 ఏళ్ల పిల్లలకు టీకాలు , ఆరోగ్య తనిఖీలు, పోషకాహార పంపిణీలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కొత్త గర్భిణీలను నమోదు చేయడం, పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించారు.పిల్లల ఇండ్లకు వెళ్లి తల్లులకు శిశువుకు పాలు ఇచ్చే విధానంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళావతి, సునీత, అంగన్వాడి టీచర్లు సుజాత, శిరోమణి,ఆశా కార్యకర్త ఈశ్వరి పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ బి ఐటి లో డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్ వర్క్ షాప్

**టీ మీడియా, ఫిబ్రవరి 7 ,ఖమ్మం**: భారతదేశంలో కృత్రిమ మేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు ఏఐ సాధనాలపై అవగాహన కలిగి ఉండి వాటిని సమాజ అవసరాలకు ఉపయోగించుకోవాలని కరస్పాండెంట్ డా. ధాత్రి సూచించారు. స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో జరిగిన ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన "డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్" వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా అత్యాధునిక సదుపాయాలు మరియు డాక్టరేట్ అర్హత కలిగిన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో ఉత్తమ వేదికను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన టెక్నోక్రాట్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం త్వరలో ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇండియా ఏఐ ప్రీ-సమ్మిట్ 2026 కు ముందస్తు కార్యక్రమాల భాగంగా జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజ్ కుమార్ మాట్లాడుతూ, సాధారణ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాలని కళాశాల ప్రోత్సహిస్తోందని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంలను క్రమం తప్పకుండా ఉపయోగించి విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా తయారవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డా. ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశంలో ఏఐ నైపుణ్యాల్లో భారీ లోటు ఉందని పేర్కొన్నారు. స్వంత ఏఐ మోడల్స్ మరియు డేటాసెట్ల అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా వినియోగించగల ఏఐ ఇంజినీర్ల కొరత ఎక్కువగా ఉందని తెలిపారు. అలాగే ఏఐ అభివృద్ధికి భారీగా విద్యుత్ అవసరం మరియు స్థిరమైన ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు కీలకమని చెప్పారు. ఏఐ డెమోక్రటైజేషన్ అంటే దాని ప్రయోజనాలు సమాజంలోని "చివరి వ్యక్తి" వరకు చేరాలని ఆయన స్పష్టం చేశారు.అలాగే ఫిబ్రవరి 2026లో న్యూఢిల్లీ లో జరుగుతున్న ఇండియా--ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 గురించి ప్రస్తావిస్తూ, గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ ఏఐ సదస్సు



ఇదేనని తెలిపారు. "సాక్ష్మ టశీతీ సాశ్రీశ్రీ" అనే ప్రధాన థీమ్‌తో, "ఏఐను మరింత శక్తివంతంగా ఎలా చేయాలి?" అన్న దానికన్నా "ఏఐను అందరికీ ఎలా చేరువ చేయాలి?" అన్న దిశగా ప్రపంచ చర్చను మలుపు తిప్పుతున్నదని వివరించారు.కార్యక్రమం చివరలో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఏఐ భవిష్యత్తు మరియు జాతీయ అభివృద్ధిలో దాని పాత్రపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ హెడ్ డా॥ యమ్. మురళీ మోహన్, పి. అశ్విని, వివిధ విభాగాల హెచ్. ఒడీలు, టి.పి.ఐ. యస్. సవిత తదితరులు పాల్గొన్నారు.




## కస్తూర్భాలో ఘనంగా వీడ్కోలు వేడుక

### ఉన్నత స్థాయిలో నిలవాలి -ఎంఈవో జయరాజు

**టీ మీడియా,ఫిబ్రవరి07,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో శనివారం ద్వితీయ ఇంటర్, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు ఆల్‌ది బెస్టు తెల్పుతూ వారికి పూలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో దుగ్గిరాల జయరాజు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు. టాలెంట్ టెస్టు, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్నారని, జాతీయ స్థాయిలో ఖాన్ అకాడమీ ద్వారా అవార్డు అందుకోవటం లో స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య కృషిని కొనియాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య, విజయలక్ష్మి, ఝాన్సీ, కవిత, వసంత, మమత, సరిత, కృష్ణవేణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వారి ముత్యాల తలంబ్రాల కు భారీ విరాళం

**టీ మీడియా ,ఫిబ్రవరి 7, భద్రాచలం టౌన్ :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంకు శనివారం విశాఖపట్నం వాస్తవ్యులు జి పుష్పారావు దంపతులు సీతారామచంద్రస్వామి వారి దర్శనం కు వచ్చారు. ఆలయ సిబ్బంది వారికి ప్రత్యేక దర్శనం చేపించారు. అనంతరం స్వామి వారికి విరాళంగా 19 లక్షల రూపాయల ను శ్రీ రామనవమి రోజున స్వామి వారి కళ్యాణం కొరకు అవసరమైన ముత్యాల తలంబ్రాలను ఇవ్వాలనే సంకల్పంతో వారు తమ వంతుగా 19 లక్షల రూపాయలను దేవస్థానం ఎకౌంటు నాకు ట్రాన్స్ఫర్ చేసి ఉన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి నిదర్శించుకోవడం స్వామి వారి కళ్యాణం లో మేము భాగస్వాములు అవ్వడం చాలా అదృష్టం అని, ఇంత చక్కని కార్యక్రమం లో మేము భాగస్వాములం అవ్వడం ఎంతో సంతోషంగా భావిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈవో కె.దామోదర్ రావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విజయ కళాశాలలో చోరీ.

### మాస్కులు; గ్లౌజులు ధరించినట్లు సిసి లో రికార్డు.

**టీ మీడియా ,ఫిబ్రవరి 7, కొణిజర్ల:**మండల పరిధిలోని తనికెళ్ల సమీపంలో ఉన్నశుక్రవారం అర్ధరాత్రి తెల్లవారుజామున సమయంలో విజయ ఇంజినీరింగ్ కాలేజీలో కొంతమంది గుర్తుతెలియని దొంగలు కాలేజీ లోకి అక్రమంగా ప్రవేశించి బీరువాలోని నగదు సుమారు 77, 642 రూపాయలను చోరీకి గురైనట్లు కళాశాల ప్రిన్సిపల్ చిన్నయ్య పోలీస్ వారికి సమాచారం అందించారు. పోలీసు వారు క్లూస్ టీం తో కళాశాలకు వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. కళాశాల ఏర్పాటుచేసిన సీసీటీవీ పరిశీలించగా దొంగలు మాస్కులు గ్లౌజులు ధరించి పక్క ప్రణాళికతో చోరీకి ఎత్నించినట్టు పోలీసు వారు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సూరజ్ తెలిపారు.

## మేకల జ్ఞానేశ్వరి కి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

**టీ మీడియా, ఫిబ్రవరి 7, తిరుమలాయపాలెం:**శనివారంతెలంగాణ రాష్ట్ర స్థాయి లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించబడిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో (స్టేట్ లెవెల్) ఖమ్మం జిల్లా , పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ జల్లేపల్లి విద్యార్థినీ మేకల జ్ఞానేశ్వరి ద్వీతీయ బహుమతి సాధించినది. ఈ సందర్భంగా ఆమెకు ట్రోఫీ ప్రశంసా పత్రం



మరియు 3000/ రూపాయల నగదు బహుమతి ని రాష్ట్ర ఫోరం అధ్యక్షులు శ్రీ రథంగపాణి రెడ్డి మరియు దాతలు నక్క శ్రీనివాసయాదవ్ గార్ల నుండి స్వీకరించింది. రాష్ట్ర స్థాయి లో రెండవ బహుమతి సాధించి, ఖమ్మం జిల్లా, మరియు జల్లేపల్లి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటినందుకు విద్యార్థినీ జ్ఞానేశ్వరిని మరియు విద్యార్థిని ని తీర్చిదిద్దిన సోషల్ స్టడీస్ టీచర్స్ మరికంటి సురేష్ , చామకూరి పుల్లయ్య గార్లను స్కూల్ హెడ్ మాస్టర్ దారా రాజేష్ , మరియు ఉపాధ్యాయులు జి పార్థసారధి, ఎన్ నాగేశ్వరరావు, ఎం.ఎ. భాస్కర రాజు , ఎ సునీత రాణి, జి ఫణి, విబి, రామారావు, కె సైదులు, ఎం నళిని, రంజిత్ కుమార్,లక్ష్మీరాణి, ముకుందరావు, ఝాన్సీరాణి, ఉపేందర్, నంధ్య,ఉష శ్రీ, రాజేశ్వరి, సిబ్బంది మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థినిని ఆమె తండ్రి మేకల సైదులు ను అభినందించారు. ఇలాగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరుశాతం ఫలితాలను సాధించడమే గాక, ఏ పరీక్షలు, పోటీలు ఎదురైనా ఇలాగే ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్రస్థాయిలో మన పాఠశాలను అగ్రస్థానంలో నిలపాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సహకరించిన జిల్లా టాలెంట్ పరీక్ష ఫోరం అధ్యక్షుడు చల్లగాని కృపా బాలానందం ,ప్రధాన కార్యదర్శి పాశం శ్రీనివాసరావు, కోశాధికారి జె. సురేష్ , సలహదారుడు టి. సుబ్బారావుల కు పాఠశాల తరపున ధన్యవాదముల తెలిపారు. అలాగే పేరుకు తగ్గట్టుగా జ్ఞానాన్ని సంపాదించిన జ్ఞానేశ్వరి కి జన్మనిచ్చినందుకుగాను తండ్రి మేకల సైదులు ను పలువురు అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ వైద్యానికి నిధులు మరింత పెంచాలి

- డాక్టర్ ఆళేనే ప్రవీణ్, నున్నా నాగేశ్వరరావు
- విజయవంతంగా జరిగిన నెల నెలా

**ఉచిత మెడికల్ క్యాంపు**

**టీ మీడియా,ఫిబ్రవరి 7 , ఖమ్మం**

అందరికీ తక్కువ ఖర్చుతో వైద్య సౌకర్యాలు కల్పించడానికి ఒక సంజీవని లెక్క ఖమ్మం మెడికల్ క్యాంపు నెల నెలా నడుస్తుందని ప్రముఖ హార్ట్ డాక్టర్ ఆళేనే ప్రవీణ్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సీపీఐ(ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ, బివికే కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్‌లో శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆళేనే ప్రవీణ్, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ క్యాంపు మారిందని కొనియాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఫాస్ట్ ఫుడ్, జింక్ ఫుడ్ వాడకం తగ్గించాలి అని కోరారు. ప్రతి రోజూ వ్యాయామం జీవితంలో ఒక భాగం చేసుకోవాలని కోరారు. చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇతర ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా బడ్జెట్లో ఆరోగ్య రంగంలో పేద ప్రజలు కోసం నిధులు మరింత పెంచాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఖమ్మం మెడికల్ క్యాంపు లో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించడానికి భవిష్యత్తు లో తగిన ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తిరిగి వచ్చే నెల 7న ఉచిత మెడికల్ క్యాంపు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వందలాది మంది పేషెంట్లకు ఉచితంగా టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేసి రెండు సార్లు బ్లడ్ టెస్ట్ లు ప్రముఖ డాక్టర్లు సి భారవి, యలమద్ది వినీషా, అడపా జయశ్రీ, పిల్లలమర్రి సుబ్బారావు, తన్మయ్, జెట్ల రంగారావు పర్యవేక్షణలో చేసి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, బోడపట్ల సుదర్శన్, పారుపల్లి అరుణ కుమారి, పి. శివనారాయణ, జె వెంకన్న బాబు, వాసిరెడ్డి వీరభద్రం, ఎస్కే అఫ్జల్, పి.కృష్ణారావు, టి.వెంకట్రావు, పి.ప్రమీల, విజయలక్ష్మి, సీతా, రామశేఖరం తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్యాన్ని నివారించండి

**- అకాడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి**

**టీ మీడియా,ఫిబ్రవరి 7 ,తిరుమలాయపాలెం** : తిరుమలాయపాలెం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, విద్యార్థులకు కాలుష్య కారక శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించటం పైన ఒక అవగాహన సదస్సు జరిగింది. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పునరుద్ధరించడానికి వీలు లేని శిలాజ ఇంధనాల వలన, కాలుష్యం పెరగడమే కాకుండా అవి త్వరలోనే కనుమరుగై పోతాయని, తద్వారా భావితరాలకు అందుబాటులో లేకుండా పోతాయని అవగాహనపరిచారు.వాటి బదులుగా పునరుద్ధరించడానికి వీలైన సౌరశక్తిని, జల శక్తిని, వాయు శక్తిని, వివిధ రూపాలలో వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహిత సమాజానికి దోహదపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరూ సంరక్షణ సమతా మహోత్సవం అనే ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమీషన్ వారి ప్రతిజ్ఞను చేసి శిలాజ ఇంధనాల ద్వారా జరిగే కాలుష్యాన్ని తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ తహశీల్దార్‌గా సంధ్య బాధ్యతలు



**టీ మీడియా, ఫిబ్రవరి 7 ,ముదిగొండ:** ట్రైనీ డిప్యూటీ తహశీల్దార్ , ట్రైనీ తహశీల్దార్‌గా సంధ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. శిక్షణలో భాగంగా ఆమె ఇక్కడ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. ఆమె మండలంలోని రెవెన్యూ అంశాలు, పాలనా పరమైన అంశాలపై ఇక్కడ క్షేత్రస్థాయి అవగాహన పెంచుకోనున్నారు.



## ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

**టీ మీడియా, ఫిబ్రవరి 7, బూర్గంపహాడ్ :** భూర్గంపాడు మండల కేంద్రం లోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన మా నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన పుట్టి చిన్న నరసింహారావు కు అనే వ్యక్తి కి 10,000/- రూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇతనికి భార్య శ్రీలత, ఒక బాబు, పాప, వృద్ధురాలైన తల్లి చిట్టెమ్మ వున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో తాపీ పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. తెలిసిన వారి ద్వారా హైదరాబాద్ కు తాపీ పని కోసం వెళ్ళాడు. పది రోజుల క్రితం పని ముగించుకొని ఆటోలో వస్తున్నా క్రమంలో మరొక ఆటో డీ కొట్టడంతో రెండు కాళు ళ్ళ పూర్తిగా విరగడం జరిగింది. అక్కడే వైద్యం చేయించే స్థోమత లేక ఇంటికి తీసుకు వచ్చి భద్రాచలం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. అక్కడ వైద్యులు ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్ చేయించడం జరిగింది. ఇతను మంచానికే పరిమితం కావడంతో పిల్లల చదువులకు, వైద్య ఖర్చులకు కూడా ఇబ్బందిగా ఉందని దాతలు సహాయం చేయాలని తల్లి చిట్టెమ్మ దాతలను సంప్రదించగా మా నేస్తం ట్రస్ట్ దృష్టికి ఈ విషయం తెలియగానే ఈ రోజు వారి వద్దకు వెళ్ళి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున 10,000/-రూ ఆర్థిక సహాయం ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి, వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్, గౌరవ సలహాదారులు బత్తుల రామకొండా రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ సంకా సురేష్, సభ్యులు డి బాలనారాయణ రెడ్డి, గ్రామస్థులు పల్లశీటి రమేష్, శనగా మల్లేష్, బర్ల బాబు, శనగా బాబు పాల్గొన్నారు.



## సిఐయస్ఎఫ్ జవాన్ కి సత్కారం

**టీ మీడియా ఫిబ్రవరి 7, భూర్గంపాడు :** భూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన బొల్లు అంజనరావు తనయుడు అయిన బొల్లు పవన్ నూతన సిఐయస్ఎఫ్ జవాన్ గా ఎంపిక అయ్యి ఉద్యోగం సాధించిన సందర్భంగా తన చిన్న నాటి నుండి చదువుకున్న న్యూ సెంచరీ హై స్కూల్ కి వచ్చి స్కూల్ కరస్పాండెంట్ఆశిక్ ని, అదేవిధంగా ప్రధానోపాధ్యాయురాలు నహేద, పాఠశాల సిబ్బందిని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ సందర్భంగా బొల్లు పవన్ మాట్లాడుతూ నా చిన్న నాటి నుండి నా తల్లిదండ్రులు కష్టపడి చదివించారు అని, నా కృషి, పట్టుదల తోనే నేను సిఐయస్ఎఫ్ జవాన్ గా ఎంపిక అయ్యాను అని, నా చిన్ననాటి నుండి చదివిన పాఠశాలను మరువబోను అని, నా జీవితానికి తొలి మెట్టు అయిన పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా నన్ను తీర్చిదిద్దిన నా దైవ సమానులు మా కరస్పాండెంట్ లైక్ సార్, నహేద మేడం తో పాటు మా ఉపాధ్యాయులను మరువబోను అని, నా తల్లి దండ్రులతో పాటు వీరికి కూడా రుణపడే ఉంటాను అని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి మార్గాన్ని ఎంచుకుంటే మన విజయ లక్ష్యం గెలుపు బాట వేస్తుంది అని పవన్ పేర్కొన్నాడు.



## ఏరులై పారుతున్న మద్యం

**టీ మీడియా ఫిబ్రవరి 7, బూర్గంపాడు :** భూర్గంపాడు మండల పరిధిలోని సదురు ఉప్పసాక పంచాయతీ నందు అక్రమంగా వెలిసిన బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాలపై తగు చర్యలు తీసుకోవాలని భద్రాచలం సంబంధిత ఎక్సైజ్ శాఖా అధికారి గారికి వినతిపత్రం అందజేసిన ఉప్పసాక గ్రామ పంచాయతీ మహిళలు. గుడి బడి అనే తేడా లేకుండా బజారుకు రెండు బెల్ట్ షాపులను నడుపుతున్నారు అని, దీనివలన చాలా ఇబ్బందికర సమస్యలను ఎదుర్కొంటున్నాము అని, రాత్రి పగలు తేడా లేకుండా ఈ మద్యానకి బానిసైన వ్యక్తులు ఫుల్లుగా తాగేసి రోడ్లమీద అల్లర్లు సృష్టిస్తున్నారు అని, చుట్టుప్రక్కల ఏరియా లలో తాగిన మందు సీసాలను పారవేస్తూ, అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలగజేస్తున్నారు అని, అందువలన ఈ బెల్ట్ షాపులను మూసివేసి మాకు విముక్తిని ప్రసాదించ వలసినదిగా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నామని ఆ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఏసీబీ కి చిక్కిన ఎఫ్‌డిసి డివిజనల్ మేనేజర్

అటవీ అభివృద్ధి సంస్థ లో సంచలనం సృష్టించింది. రాష్ట్ర బాస్ కార్యాలయం సమావేశం లో ఉండగా రెంజర్ రాజేందర్ ను ఏసీబీ అదుపులో తీసుకోవడం సంస్థ ను కుదిపేసింది.



## విద్యతోనే బంగారు భవిష్యత్తు

**టీ మీడియా ఫిబ్రవరి 7 కామేపల్లి:** విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంఈఓ వెంకట్ అన్నారు. ముచ్చర్ల- జస్తిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లను గ్రామానికి చెందిన తిరుమల సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ చల్లా తిరుమల్ రావు వితరణగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదే రాంబాబు, మల్లెంపాటి శ్రీనివాసరావు, కోలా వెంకటేశ్వర్లు, గాడేపల్లి నరసయ్య, రేగళ్ల శ్రీరామ్, చల్లా సాయికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరప్, డోనాల్డ్ ట్రంప్ విధానాలకు, ఒత్తిడికి లొంగిన మోడీ

**టీ మీడియా ఫిబ్రవరి 7, బోనకల్**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, యూరప్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసుకున్న ఒప్పందాల వల్ల మన దేశ ప్రజలకు ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతుందని, దేశ చరిత్రలోనే తొలిసారిగా పార్లమెంట్లో రాష్ట్రపతి ప్రసంగానికి సమాధానం చెప్పకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పారిపోయాడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆళ్ల హనుమంతరావు అత్యంత క్రమశిక్షణ కలిగిన నాయకుడని నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోనే పెద్ద బీరవల్లి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఆళ్ల హనుమంతరావు సంస్మరణ సభ ఆ గ్రామ సర్పంచ్, సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. తొలుత ఆళ్ల హనుమంతరావు చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, డివిజన్ కార్యదర్శి సభ్యులు పాపినేని రామ నరసయ్య, మండల కార్యదర్శి కిలారి సురేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆళ్ల హనుమంతరావు లాంటి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం గ్రామానికి పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ ఏ పని అప్పగించిన నీతి నిజాయితీగా పనిచేయటంలో హనుమంతరావు అగ్రభాగాన ఉండేవారన్నారు. గ్రామాభివృద్ధిలో హనుమంతరావు పాత్ర మరువలేనిది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె కార్మిక సంఘాలు చేపట్టినట్టు తెలిపారు. మన దేశ చరిత్రలోనే పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్ నుంచి పారిపోయి రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో బిజెపి ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుందన్నారు.

